# పెళ్ళిచూపులు

వెడ్డింగ్ కార్డు చేత్తో పట్టుకుని మల్లికార్జున్....తాతయ్య దగ్గరికి పరిగెత్తుకుంటూ వెళ్ళి భోరు మన్నాడు.

"ఏమైందిరా....మల్లీ" అడిగాడు తాతయ్య కంగారుపడిపోతూ....

"ఏం చెప్పను .... తాతయ్యో...." మరోసారి భోరు మన్నాడు.

"ఏమైందో ముందు చెప్పి ఆ తరువాత భోరుమనరా...." అన్నాడు భోరు భరించలేనట్లు....

"పెళ్ళట.... పెళ్ళి....ఆ మిత్ర ద్రోహికి...." అనేసి, ఏదో గొణుక్కుంటూ .... ఉఛ్వాసనిశ్వాసాలు బరువుగా తీస్తూ.... వెడ్డింగ్ కార్డువైపు పిచ్చిచూపులు చూస్తూ ....ఎలాగైనా వీడ్నిహత్యచేసి.... వెడ్డింగ్ కార్డును ముక్కలు ముక్కలుగా నరికేసి కాకులకు గద్దలకు వేసేయాలి అనుకున్నాడు కసిగా.

కాని హత్య ఎలా చెయ్యాలో తెలియక .... వెడ్డింగ్ కార్డు ముక్కలు మాత్రం కాకులు గద్దలు ముట్టవని తెలిసి....మరి ఇంకేంచేస్తే తనకసి తీరిపోతుందో అర్థంకాక తలబద్దలు కొట్టుకోబోయి "అమ్మో .... వదులే" అనుకుని....ఆ వేళం తీవ్రమైపోతూవుంటే కాసేపు జుట్టు పీక్కుని "అయ్య బాబోయ్" జుట్టు ఊడిపోతే నా పర్సనాలిటీ దెబ్బతినిపోదూ...." అనుకుని జుట్టు పీక్కోవడం మానేసి అలా ఆలోచిస్తుంటే....బుర్రలో ఫ్లాష్ లాగా ఓ ఐడియా మెరిసినటయి..

వెంటనే వెడింగ్ కార్డును పట్టుకుని జాగ్రత్తగా నూటపదహారు ముక్కలుగా చింపి పరుగునవెళ్ళి ఇంటి ఎదురుగా ప్రవహిస్తున్న మురుగు కాలవలో పడేసి చేతులు దులుపు కుంటూ వచ్చి మంచం మీద పడుకుని కాసేపు భగ్న ప్రేమికుని పోజొకటి పెట్టి "ఛీ .... ఛీ .... మరచిపోదాం అంటే నిద్రయినా పట్టడం లేదు" అనుకున్నాడు రాత్రి ఏడుగంటల యినా కాకముందే. ఇక ఇలా పడుకున్నా మర్చిపోలేను అనుకుంటూ లేచి ప్రేమనగర్ సినిమాలో నాగేశ్వరరావు పోజు పెట్టేసి గొంతు సవరించుకుని శూన్యంలోకి చూస్తూ "నిదుర పోతే మరచిపోగలను....నిదుర రాదు"

మరచిపోతే నిదురపోగలను.. మరపురాదు" పాడుతూవుంటే ... ఆసీన్ చూసి తాతయ్య పెద్ద కంగారు పడిపోతూ "ఏమైందో చెప్పరా అంటే.... చెప్పకుండా ... పోజులు....పాటలు ఏమిట్రా ... సాయంత్రం బజారు వెళ్ళేప్పుడు బాగానే వున్నావుగా....ఇంతలో ఏమొచ్చి ఇలా ప్రవర్తిస్తున్నావో నాకసలే తులసిదళం చదివినప్పటి నుంచి భయంగా వుంది. నీ వాలకం చూస్తుంటే నాకేదో ... అనుమానంగా వుంది కొంపదీసి ... నీకు....?" గాభరా పడిపోతూ అంటున్న తాతయ్యను ... పరుగున వచ్చి గట్టిగా ... "అమ్మో .. తులసిదళం ... జ్ఞాపకం చెయ్యొద్దు .... ... భయం" అన్నాడు భయపడు ...

"నోరు మూసుకుని ... మయిందో చెప్పరా" అం... విసుక్కున్నాడు తాతయ్య

"నోరు మూసుకుని ... చెప్పమంటావు తాత ..." అన్నాడు అమాయకంగా.

"నీ ఇష్టం వచ్చినట్లు ... చెప్పి తగలడు" అన్నా... తాతయ్య కోపంగా....

ఇంక ఆలస్యం చేస్తే ... ఎక్కువై "నా ఆస్తిలో ... గవ్వ కూడా ఇవ్వను ... అంటాడని భయపడి, ...

## మైసూర్ వడ



**కావలసిన వస్తువులు :**

కందిపప్పు, సెనగపప్పు, మినపపప్పు, పెసరపప్పు-నాలుగూ 4గ్లాసులు; ఒక స్పూన్ మిరియాలు, 5 పెద్ద ఉల్లిపాయలు, 5 పచ్చిమిరపకాయలు, చిన్న అల్లం ముక్క, కరివేపాకు, కొంచెం ఉప్పు నూనె 200 గ్రా.

**చేయు విధానం :**

మొదట నాలుగు రకాల పప్పుల్ని రాళ్ళులేకుండా బాగుచేసుకుని,గిన్నెలో నానబోసి నాలుగ్గంటలు నాననివ్వాలి. తర్వాత రోట్లోవేసి ఎక్కువ నీళ్ళు పోయకుండా మెత్తగా రుబ్బాలి ఉల్లి పచ్చిమిర్చి, అల్లం సన్నగా తరిగి వాటిని మిరియాలు, కరివేపాకు, ఉప్పు రుబ్బిన పిండిలో కలపాలి పొయ్యిమీద మూకుడుపెట్టి, నూనె పోసి, బాగా మరిగిన తర్వాత పిండిని వడలు లాగా తట్టి నూనెలో వేయాలి. బాగా వేగనిచ్చి, వేడివేడిగా తింటే ఎంతో రుచిగా వుంటాయి.

—ఎమ్. రాజేశ్వరి (కావలి) ❋

గొంతుసవరించుకుంటూ విషాదంగా ఓ నవ్వు నవ్వి ఆ తరువాత గంభీరంగా ముఖం పెట్టేసి "ప్రపంచంలో ఇంకెవరికైనా ఇలాంటి ద్రోహం జరిగిందేమో నాకు తెలియదు.... కాని.... నాకు జరిగింది, ఎలా చెప్పను.... ఏం చెప్పను.... పది రోజుల క్రితం నువ్వు .... అమలాపురంలోని అప్పారావుగారి ఏకైక పుత్రిక అమలను చూడ్డానికి వెళ్దాం అంటే అందుకు నేను "నువొద్దు తాతయ్య ఈ కాలంలో ఫ్రెండ్సుతో పెళ్ళి చూపుల కెళ్ళడం ఫ్యాషన్" అని నిన్ను ఒప్పించి నా ప్రాణ స్నేహితుడైన మధుసూదన్‌ను తీసుకుని పోయా గుర్తుందా....?"

"ఆ .... గుర్తులేకేం .... ఆ అమ్మాయి నీకు నచ్చిందన్నావుగా. ముహూర్తం పెట్టుకునేందుకు వాళ్ళని రమ్మని వెంటనే ఉత్తరం రాశాగా... అదంతా ఇప్పుడెందుకూ ఆ తరువాత ఏమైందో చెప్పు"

"ఏం చెప్పను అమలని చూసిన మొదటి చూపులోనే మనసు పారేసుకుని.... ఆ అందానికి... మంత్ర ముగ్ధుడనయ్యి.... నోటమాటరాక.... కళ్ళప్పగించి... చూస్తున్న నన్ను వాళ్ళు మాట్లాడించలేక అన్ని విషయాలు వాడితోనే మాట్లాడారు. మేము తిరిగొచ్చేప్పుడు వాడ్ని ఎంతగానో మెచ్చుకుంటుంటే ఇంత మంచి ఫ్రెండుని పొందిన నేనెంత అదృష్టవంతుడినో .... అని మురిసిపోయిన నాకు ఎంత దురదృష్టవంతుడినో ఇప్పుడు అర్థం అయింది.

"నాకు మాత్రం ఈ సోది అర్థం కావడం లేదు" అన్నాడు తాతయ్య తలపట్టుకుంటూ....

"అయ్యో.... ఇంకా.... అర్థం కాలేదా....? ఆ అప్పారావుకూ ఆయనగారి పుత్రికా రత్నంకు ఆ మధుగాడే నచ్చాడట. అమల వాణ్ణితప్ప ఇంకెవ్వరిని చేసుకోను అని అన్నం మానేసి పట్టుపట్టి మంచం ఎక్కేసి .... వాడి పేరే కలవరిస్తుంటే అది చూసిన డాక్టర్లు "వెంటనే ఆ కలవరించిన వాడితో పెళ్ళి చెయ్యకపోతే ప్రాణానికే ప్రమాదం" అన్నారని అప్పారావు అర్జంటుగా వచ్చి వాళ్ళతో మాట్లాడి ముహూర్తం పెట్టించేశాడట, రేపే పెళ్ళని.... ఈ సోదంతా ఆ మధుగాడు ఇవాళ్లో కనిపించి చెప్పి వెడ్డింగ్ కార్డు కూడా ఇచ్చాడు. ఇప్పుడు నాకు బుద్ధి వచ్చింది. పెళ్ళి చూపులకెళ్ళేప్పుడు నిన్ను తప్ప ఇంకెవరిని తీసుకుపోను నీ మీద.... చనిపోయిన తల్లిదండ్రుల మీద ఒట్టు" అంటూ చెంపలు వాయించుకుంటూ మరో సారి బోరుమన్నాడు.

నీతి: — పెళ్ళిచూపులకు ఫ్రెండ్సుని తీసుకుపోరాదు.

— కె సి లలిత


